PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 15 | శుక్రవారం 17, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari





## డీలిమిటేషన్‌తో

# నష్టం ఉండదు

## మీకు బ్లాంక్ చెక్ ఇస్తున్నా

- మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్‌లో వివక్ష ఉండదని ప్రధాని హామీ
- ఉత్తర, దక్షిణ రాష్ట్రాలనే తేడా లేకుండా న్యాయం చేస్తామని ప్రకటన
- ఈ అంశంపై రాజకీయం చేయవద్దని విపక్షాలకు సూచన
- మహిళా రిజర్వేషన్ల క్రెడిట్ మీరే తీసుకోవచ్చని విపక్షాలకు ఆఫర్
- 2029 నాటికి కోటాను అమలు చేయకపోతే మహిళలను ఒప్పించలేమని వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : మహిళా రిజర్వేషన్ల అమలుకు ముందు చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) విషయంలో ఎలాంటి వివక్షకు, అన్యాయానికి తావుండదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ విషయంలో తాను "గ్యారెంటీ", "ప్రామిస్" వంటి పదాలను ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నానని, ఉత్తర, దక్షిణ రాష్ట్రాలనే తేడా లేకుండా ఈ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. గురువారం లోక్‌సభలో 'రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026'పై జరిగిన చర్చలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని పిలుపునిచ్చారు. "ఈ బిల్లు ఘనతను మీరే

2లో



## ఏపీలో ఇంటింటి గణన

# ప్రారంభం

## స్వయంగా తన వివరాలు నమోదు చేసుకున్న సీఎం

- ఏపీలో ఇంటింటి గణన, గృహాల జాబితా సేకరణ ప్రారంభం
- స్వీయ నమోదు ప్రక్రియను ఆరంభించిన సీఎం చంద్రబాబు
- ఆన్‌లైన్‌లో తన వివరాలను స్వయంగా నమోదు చేసుకున్న ముఖ్యమంత్రి
- మొత్తం 33 ప్రశ్నలతో కూడిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ
- ఈ నెల 30వ తేదీ వరకు ప్రజలు వివరాలు నమోదు చేసుకునే అవకాశం

అమరావతి,ఏప్రిల్16 : ఆంధ్రప్రదేశ్‌లో ఇంటింటి గణన, గృహాల జాబితా సేకరణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా చేపట్టిన స్వీయ నమోదు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రక్రియను ముఖ్య మంత్రి చంద్రబాబు స్వయంగా తన వివరాలను నమోదు చేసి ఆరంభించారు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఆయన ఈ ప్రక్రియను పూర్తి చేశారు. రాష్ట్ర జనాభా గణన

2లో



## టీడీపీలో ఎన్నో సంస్కరణలకు

# లోకేశ్ శ్రీకారం

- మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి, ఏప్రిల్ 16 : పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ధైర్యంగా ముందడుగు వేసిన నాయకుడు లోకేశ్ అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాష్ట్రం బాగు కోసం ఎక్కడా వెనుకడుగు వేయలేదని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒంగోలు మహానాడు నిర్వహణ సహా పార్టీ కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా చూడటం లోకేశ్ కోఆర్డినేషన్ వల్లే సాధ్యమైందని చెప్పుకొచ్చారు. ఓ ప్రాంతీయ పార్టీని గొప్పగా నడుపుతూ లోకేశ్ అన్ని విధాలా టీడీపీని ముందుకు నడిపిస్తున్నారని

2లో

## జగన్‌కు ఉన్న ప్రేమ ఒక్కటే

# గొడ్డలి పార్టీ.. గొడ్డలి గుర్తు

- మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి, ఏప్రిల్ 16 : మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ బతుకే ఒక అరాచకమని విమర్శించారు. ఐదేళ్లు నిధులు, బిల్లులు ఇవ్వకుండా జువ్వలదిన్నె హార్బర్‌ను అడ్డుకొని మత్స్యకారుల పొట్ట కొట్టిన వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యానించారు. ఫిషింగ్ హార్బర్‌లలో ఎస్టిమేట్‌లు పెంచి కమీషన్‌లు కొట్టేశారని ఆరోపించారు. తాము శరవేగంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌లను నిర్మిస్తున్నామని.. పూర్తి మౌలిక సదుపాయాలతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను

2లో

## అమిత్ షా వర్సెస్ అఖిలేశ్..

## లోక్‌సభలో

# వాడీవేడి చర్చ



ఏప్రిల్ 16 : మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లులపై లోక్‌సభలో నేడు సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, హోం మంత్రి అమిత్ షాల మధ్య

2లో

## జువ్వలదిన్నె హార్బర్ పనులపై విచారణకు సిద్ధమా..

# జగన్‌కు ఎమ్మెల్సీ సవాల్



నెల్లూరు, ఏప్రిల్ 16 : సాగర్ డిఫెన్స్ అకాడమీపై వైసీపీ అపోహలు సృష్టిస్తోందని ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ చూపించిన కాల్ డేటాలో ఏమి లేదని.. సంక్రాంతి, జనవరికి కాల్స్ మాట్లాడితే తప్పా అని ప్రశ్నించారు. ఇస్కపల్లి పల్లిపాలెంలో వైసీపీ బెట్టింగ్‌లకు పాల్పడుతుంటే.. పోలీసుల విజ్ఞప్తి మేరకు పెద్ద కాపు తోటయ్యతో బీఎంఆర్ మాట్లాడినట్లు తెలిపారు. గ్రామాల్లో బెట్టింగ్ వల్ల గొడవలు జరగకూడదని మాట్లాడితే తప్పా అని నిలదీశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డిని చంపిన తర్వాత జగన్ భార్యకు తొలి కాల్ వచ్చిందని.. అలాంటి కాల్స్ తాము మాట్లాడలేదని స్పష్టం చేశారు. తల్లి,

2లో

## జువ్వలదిన్నె హార్బర్ పనులపై విచారణకు సిద్ధమా.. జగన్‌కు ఎమ్మెల్సీ సవాల్

చెల్లి శీలాన్ని సొంత సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయించిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. జగన్ సంస్కారం గురించి మాట్లాడి తమ స్థాయిని దిగజార్చుకోలేమని అన్నారు. ఫిషింగ్ హార్బర్ కాంట్రాక్టర్ వైసీపీ ఎంపీ మేడా రఘునాథ్ రెడ్డే అని ఆరోపిస్తూ, హార్బర్ పనులపై విజిలెన్స్ ఎంక్వైరీకి జగన్ సిద్ధమా అని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సవాల్ విసిరారు. నిన్న (బుధవారం) జగన్ నోటికొచ్చినట్లు మాట్లాడారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విమర్శించారు. చంద్రబాబుకు వార్నింగ్ ఇచ్చే స్థాయి జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. ఇలాంటి భాష మాట్లాడటం వల్లే వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని అన్నారు. గొడవలు సృష్టించేందుకే జగన్ పర్యటనలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల నుంచి బస్సులు పెట్టి సామాన్య జనాలను తరలించి మత్స్యకారులు వచ్చినట్లు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీలు, మంత్రులను ఉద్దేశించి 'వాడు, వీడు' అని సంబోధిస్తే తిరిగి తాము మాట్లాడలేమా అని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రశ్నించారు.

మత్స్యకారులకు న్యాయం చేసింది టీడీపీనే అని మారిటైమ్ బోర్డు చైర్మన్ సత్య తెలిపారు. వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇస్తున్నామని చెప్పారు. పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలనుకునే వారిని భయపెట్టేలా జగన్ మాటలు ఉన్నాయని విమర్శించారు. కమీషన్ల కోసమే జగన్ పరిశ్రమలకు శంకుస్థాపనలు చేశారని ఆరోపించారు. ప్రధాని సూచనల మేరకే సాగర్ డిఫెన్స్ సంస్థను జువ్వలదిన్నెలో ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. మత్స్యకారుల మధ్య గొడవలు సృష్టించేందుకే జగన్ విమర్శలు చేస్తున్నారని సత్య వ్యాఖ్యానించారు.

## డీలిమిటేషన్ తో నష్టం ఉండదు... మీకు బ్లాంక్ చెక్ ఇస్తున్నా

తీసుకోండి. మీకు నచ్చిన వారి ఫొటోలతో నేను ప్రకటనలు ఇవ్వడానికైనా సిద్ధం. ఈ విషయంలో మీకు "బ్లాంక్ చెక్' ఇస్తున్నా" అని విపక్షాలను ఉద్దేశించి అన్నారు. ఈ బిల్లు దేశ రాజకీయాల దిశ, దశను మార్చే శక్తిమంతమైనదని ప్రధాని అభిప్రాయపడ్డారు. దేశ జనాభాలో సగభాగమైన మహిళలు విధాన నిర్ణయాల్లో పాలుపంచుకోవడం ద్వారా 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్యాన్ని చేరుకోవడం సులభమవుతుందని పేర్కొన్నారు. 2023లోనే 'నారీ శక్తి వందన్ అధినియం'ను ఏకాభిప్రాయంతో ఆమోదించామని గుర్తుచేశారు. "2029 నాటికి మహిళా కోటాను అమలు చేయడంలో విఫలమైతే, మన చిత్తశుద్ధిని మహిళలు నమ్మరు. దశాబ్దాలుగా వారికి నిరాకరించిన హక్కులను అందించే గొప్ప అవకాశం ఇప్పుడు మనకు లభించింది" అని మోదీ అన్నారు. గ్రామ పంచాయతీల నుంచి పట్టణ స్థానిక సంస్థల వరకు ఇప్పటికే వేల సంఖ్యలో మహిళలు నాయకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, ఇప్పుడు వారిని జాతీయ స్థాయిలో విధాన నిర్ణయాల్లో భాగస్వాములను చేయాల్సిన సమయం వచ్చిందని ప్రధాని తెలిపారు. అంతకుముందు, ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడాన్ని లోక్‌సభ ఆమోదించింది. విపక్షాలు రికార్డెడ్ ఓటింగ్ కోసం పట్టుబట్టడంతో, డివిజన్ ప్రక్రియ ద్వారా దీనికి ఆమోదం లభించింది.

## అమిత్ షా వర్సెస్ అఖిలేశ్.. లోక్‌సభలో వాడీవేడి చర్చ

వాడీ వేడి చర్చ జరిగింది. ఈ ప్రక్రియను జనగణనతో ప్రారంభించాలని అఖిలేశ్ యాదవ్ తొలుత సూచించారు. కులగణనను కేంద్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌పై కేంద్రం దూడుకులో అర్థం ఏమిటని ప్రశ్నించారు. 'మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రం ఎందుకు అంత తొందర ప్రదర్శిస్తోంది. మొదటగా జనగణనతో ఈ ప్రక్రియను స్టార్ట్ చేయాలి' అని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్‌కు తన పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. కానీ డీలిమిటేషన్ ద్వారా రిజర్వేషన్ అమలును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ వాదనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఘాటుగా స్పందించారు. 'దేశంలో ప్రస్తుతం జనగణన ప్రారంభమైంది. ఆ తరువాత కుల ఆధారిత సెన్సెస్ కూడా ఉంటుంది. ప్రస్తుతం గృహ గణన జరుగుతోంది. ఇళ్లు కులాల వారీగా ఉండవు. కుదిరితే ఇళ్లకు కూడా సమాజ్‌వాదీ పార్టీ కులాన్ని జోడిస్తుంది. కులగణనతో పాటు జనగణన జరుగుతుందని నేను సభకు హామీ ఇస్తున్నాను' అని హోం మంత్రి అమిత్ షా అన్నారు.

## ఏపీలో ఇంటింటి గణన ప్రారంభం

సంచాలకులు జె. నివాస్ ఈ కార్యక్రమం గురించి ముఖ్యమంత్రికి వివరించారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియలో భాగంగా మొత్తం 33 ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు se.census.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి తన వివరాలను నమోదు చేశారు. ఈ స్వీయ నమోదు ప్రక్రియలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అధికారులు కోరారు. ప్రజలు తమ ఇళ్లకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో స్వయంగా నమోదు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం కల్పించారు. దీనివల్ల జనగణన ప్రక్రియ మరింత సులభతరం, వేగవంతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

## జగన్‌కు ఉన్న ప్రేమ ఒక్కటే గొడ్డలి పార్టీ.. గొడ్డలి గుర్తు

పూర్తి చేస్తున్నామని మంత్రి చెప్పారు. మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బకొట్టేలా జగన్ తెచ్చిన జీవో నెం.217ను రద్దు చేసి ఆదుకున్నామని మంత్రి వెల్లడించారు. స్పీడ్ బోట్‌ల ద్వారా తమిళనాడు బోట్లను పట్టుకుంటే దానిపై జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తల్లి, చెల్లి అంటే ప్రేమ లేక తరిమేశారని.. ఇప్పుడు అభివృద్ధి అంటే ఇష్టం లేక పెట్టుబడులను తరిమేస్తా అంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రక్షణపై అవగాహన ఉంటే సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ సంస్థను తరిమేస్తా అని జగన్ అనలేరన్నారు. జగన్‌కు ఉన్న ప్రేమ ఒక్కటే గొడ్డలి పార్టీ.. గొడ్డలి గుర్తు అంటూ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు గుప్పించారు.

## టీడీపీలో ఎన్నో సంస్కరణలకు లోకేశ్ శ్రీకారం

మంత్రి కొనియాడారు. కార్యకర్తల సంక్షేమ నిధితో పాటు ఎన్నో కీలక సంస్కరణలకు యువనేత శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇన్సూరెన్స్ పాలసీ కార్యకర్తలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు కోటి మంది సభ్యులతో పార్టీని బలోపేతం చేయటం లోకేశ్ క్రెడిట్ అని మంత్రి అన్నారు. కష్టపడే వారికి తగిన గుర్తింపు ఇస్తూ అహర్నిశలు ప్రజల బాగు కోసం పరితపిస్తున్నారని చెప్పారు. మంత్రిగానూ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పెట్టుబడుల స్థాపనకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యా విధానంలో లోకేశ్ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## తెలుగుదేశంపార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా దువ్వారపు రామారావు



కడప ,చిన్నచౌక్, ఏప్రిల్ -17-(తరణం విలేఖరి)- తెలుగుదేశంపార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించ బడిన మాజి ఎం ఎల్ సి దువ్వారపు రామారావుకడప రజకసంఘం నాయకులు అభినందనలు తెలియజేశారు. రజక ముద్దుబిడ్డ రామారావును ఉన్నత పదవిలో నియమింపజేసిన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టి డి పి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో రాష్ట్ర రజకసంఘం మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కడప జిల్లా రజకసంఘం అధ్యక్షులు చేలో రవి, ప్రధాన కార్యదర్శి జి. కృష్ణయ్య, ఎరికలయ్య, శీను, గంగన్న, పిచ్చయ్య, చెన్నప్ప, కృష్ణ మూర్తి,రామయ్య, హరి, పెంచలయ్య, రమేష్, రమణ తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# చమర్తి వెంకట సుబ్బరాజు జ్ఞాపకార్థం క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

- తండ్రి జ్ఞాపకార్థం క్రీడాకారులకు సహాయం చేయడం అభినందనీయం
- వీరబల్లి డిప్యూటీ ఎంపీడీవో జ్యోతిశ్వర రాజు
-దాతల సహకారంతో క్రీడాకారులు కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలి
- వీరబల్లి ఎస్సై కుమారి సుస్మిత








అన్నమయ్య ఏప్రిల్ 16 (ప్రజా సీమ) : కీర్తిశేషులు చమర్తి వెంకట సుబ్బరాజు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అన్నమయ్య జిల్లా తరణం బ్యూరో చమర్తి వెంకట్రామరాజు తన తండ్రి రెండవ వర్ధంతిని పురస్కరిం చుకొని గురువారం తన సొంత నిధులతో వీరబల్లి మండల పరిధిలోని మట్లి గ్రామం లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు వివిధ క్రీడలలో పాల్గొంటున్న 22 మంది క్రీడాకారులకు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరబల్లి మండల డిప్యూటీ ఎంపీడీవో జ్యోతిశ్వర రాజు, వీరబల్లి ఎస్సై కుమారి సుస్మిత, వీరబల్లి ఎంఈఓ వీర నాగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిశ్వర రాజు మాట్లాడుతూ.. ఉన్నంతలో ఎంతో కొంత ఇతరులకు సహాయం అందించాలన్న గొప్ప మనసున్న చమర్తి వెంకట్రామరాజు తన సొంత గ్రామంలో ఉన్న పాఠశాల క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. తండ్రి ఆస్తుల కొరకు పోటీపడుతున్న ప్రస్తుత ప్రపంచంలో లక్షలు సంపాదిస్తున్న దానధర్మాలు చేసే గుణం అందరికీ ఉండద న్నారు. తండ్రి జ్ఞాపకాలు ఇతరులకు పంచాలన్న దానగుణంతో క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న చమర్తి వెంకట్రామరాజు ఆదర్శవంతంగా నిలుస్తారన్నారు. మట్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఘనమైన చరిత్ర ఉందని పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా తెలిసిందన్నారు. మట్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు డాక్టర్లు ఇంజనీర్లు ఐపీఎస్ లు తదితరు ఉన్నత స్థాయి హోదాలలో ఉన్నారంటే పాఠశాల కి గర్వకారణం అన్నారు. స్థానిక ఎస్సై సుస్మిత మాట్లాడుతూ.. పాత్రికేయ వృత్తిలో ఉంటూ తన తండ్రి జ్ఞాపకార్థం క్రీడాకారులకు సహాయ సహకారాలు అందించాలన్న గొప్ప మనసున్న చమర్తి వెంకటరామరాజును ఆదర్శంగా తీసుకుని పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడానికి దాతలు ముందుకు రావాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు దాతల సహకారంతో కష్టపడి పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే దాతల సహకారానికి సార్థకత ఉంటుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు నీటి కుంటలు వంకలు, వాగులు దగ్గరికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పలు ప్రాంతాలలో జరిగిన పలు విషాద సంఘట నలు పునరావృతం కాకుండాపిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ఎంఈఓ వీరనాగయ్య మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పోటీతత్వంతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా విద్యార్థులను ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. గుడ్ నైబర్స్ ఇండియా స్వచ్ఛంద సంస్థ మేనేజర్ నాగేశ్వర మాట్లాడుతూ.. పాత్రికేయ వృత్తిలో ఉంటూ చమర్తి వెంకటరామరాజు దానగుణంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. గుడ్ నైబర్స్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ద్వారా పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడానికి ముందు వరుసలో ఉంటామన్నారు. దాత అన్నమయ్య జిల్లా తరణం న్యూస్ పేపర్ బ్యూరో చమర్తి వెంకట్రామరాజు మాట్లాడుతూ.. తాను చదువుకున్న మట్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిగా తన తండ్రి కీర్తిశేషులు చమర్తి వెంకట సుబ్బరాజు జ్ఞాపకార్థం జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు వివిధ క్రీడలలో పాల్గొంటున్న మట్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులను ప్రోత్సహించాల న్న ముఖ్య ఉద్దేశంతో క్రీడా దుస్తులు పంపిణీ చేశామన్నారు.

తాను చదువుకున్న రోజులలో ఉన్న పరిస్థితులను విద్యార్థులకు వివరించారు. డాక్టర్లు ఇంజనీర్లు తదితర ఉన్నత స్థాయిలో మట్లి పాఠశాల విద్యార్థులు ఉండడం పాఠశాల గొప్ప చరిత్రకు నిదర్శనం అన్నారు. ప్రతి విద్యార్థి నువ్వా నేనా అన్నట్లుగా పోటీతత్వంతో చదివినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. ఇప్పటినుండి ఒక లక్ష్యంతో క్రమశిక్షణతో పట్టుదలగా చదివితే ఉన్నత పదవులు తమను వెతుక్కుంటూ వస్తాయన్నారు. ప్రధానోపాధ్యాయులు జయన్న పాఠశాలలో త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కార్యక్రమంలో తెలపగా వెంటనే స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో జ్యోతిశ్వర రాజు త్రాగునీటి సమస్య కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను దాత చామర్తి వెంకటరామరాజును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ నాగేశ్వర ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజి జయ కేతనం

### - అభినందించిన కళాశాల చైర్మన్ నిర్మల్ కుమార్ రెడ్డి




మదనపల్లె ఏప్రిల్ 16,(ప్రజా సీమ): ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజి జయ కేతనం ఎగురవేసిందని శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ నిర్మల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను, ఉత్తమ ఫలితాల సాధనకు దోహద పడిన కళాశాల లెక్చరర్లును ప్రత్యేక అభినంధనలు తెలియ జేయడం జరిగింది. కళాశాలలో విద్యార్థులు సాధించిన మార్కులు ఆధారంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లొ ఏం. సంజన 1000 మార్కులకు 989 సాధించిందని తెలిపారు. ఏ.చైతన్య 1000 కి 951, వై కార్తీక 1000 కి 950 మార్కులు కైవసం చేసుకున్నారని వెల్లడించారు. అదే విధంగా బైపీసీ విభాగం లో ఎస్.అయేషా 1000 మార్కులకు 973, ఎస్. మనోజ్ 1000 కి గాను 947 మార్కులు, అదే క్రమంలో సీఈసీ లో కె. మేఘన 1000 కి 940 మార్కులు, టి. దీపిక 1000 కి 927, మరియు 1000 కి 900 మార్కులు పైగా సాధించిన 35 మంది విద్యార్థులు సాధించడం గర్వ కారణంగా ఉంద న్నారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ నందు ఎన్ అశోక్ 470 మార్కులకు గాను 458, ఎస్. నదీనా భాను 470 కి 455, అలాగే ఎం బైపీసీ లో కె. వేద ప్రవళ్ళిక 436o81 మరియు బైపీసీ లో ఎస్. జుబియా 455 కి 441 మార్కులు, ఎస్ హర్షిత 455 కు 440, మరియు జూనియర్ సీఈసీ లో జి. సింధు 500 మార్కులకు 483, పి. శివ కుమార్ 500 కు 478, కె. శశింద్ర రెడ్డి 500 కు 477 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సీఈవో రాజేశ్వర్ రెడ్డి విద్యార్థులకు మరియు లెక్చరర్ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు కళాశాల ఏవో ఆనంద రెడ్డి అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



రాజంపేట (ప్రజా సీమ): రాజంపేట (మం) బ్రాహ్మణపల్లిలో సబ్ స్టేషన్ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దువ్వూరు శివ కృష్ణ (35) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మృతుడు తిరుపతి జిల్లా ఏర్పేడు రచగన్నేరు సబ్ స్టేషన్ లో వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం రాత్రి పని నిమిత్తం బ్రాహ్మణ పల్లి నుంచి రాజంపేట కు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని దుర్మరణం చెందాడు. మృతుడికి భార్య , ఇద్దరు పిల్లలు కలరు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మోహన్ రెడ్డిని సన్మానించిన పోలి సుబ్బారెడ్డి



సిద్ధవటం ( ప్రజా సీమ ) : రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లా నందు గురువారం ఉదయం టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన శనివారపు మోహన్ రెడ్డిని రాజంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు పోలి సుబ్బారెడ్డి శాలువాతో సన్మానించి పూలమాల వేసి పుష్పగుచ్ఛం అందజేసి స్వీట్లు పంచారు అనంతరం పోలీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కష్టపడే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని దీనికి ఉదాహరణే మోహన్ రెడ్డి అని పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మండల వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేసే వారు అని అటువంటి వ్యక్తిని పార్టీ గుర్తించి రాష్ట్రస్థాయి పార్టీ పదవి ఇవ్వడం ఎంతో సంతోషకరంగా ఉందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు, తుర్ర ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పులపుత్తురులో వ్యక్తి హత్య







రాజంపేట (ప్రజా సీమ): కడప జిల్లా రాజంపేట మండలం పులపుత్తురు గ్రామంలో గతరాత్రి దంపెట్ల మల్లిఖార్జున (40) అనే వ్యక్తి హత్య కు గురయ్యాడు. దంపెట్ల మల్లిఖార్జునకు తల వెనుక బలమైన గాయం కావడంతో మృతి చెందాడు. రాత్రి మద్యం సేవించి గ్రామంలో పలువురిని దూషించిన దంపెట్ల మల్లిఖార్జున ను, అర్ధరాత్రి గుర్తు తెలియని వారు దాడి చేయడంతో తల వెనుక బలమైన గాయం తగిలి గ్రామం మధ్యలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు పలువురుని శాపనార్థాలు పెడుతూ విలపిస్తోంది. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజంపేట వైసిపి ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తన భర్త హత్య వెనుక, బెల్ట్ షాపు మహేష్ రాజు, సుబ్బారెడ్డిల హస్తముందని, తమకు న్యాయం చేయాలని విలపిస్తూ ఆరోపించారు. రాజంపేట రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



















# ఫలితాల్లోనూ రాజే

- జిల్లాకే గర్వకారణం రాజు విద్యాసంస్థల అద్భుత ఫలితాలు
- ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జిల్లా ఫస్ట్ మార్కులు
- టెన్త్ సిబిఎస్ఈ ఫలితాల్లో జిల్లా, టౌన్ ఫస్ట్ మార్కులు
- అభ్యాసనం, అంకితభావమే విజయానికి సోపానాలు
- ఇష్టంతో కష్టపడినప్పుడే అద్భుత విజయాలు
- రాజు విద్యా సంస్థల కార్యనిర్వాహక కార్యదర్శి చమర్తి లోకేష్ రాజు

రాయచోటి,(ప్రజా సీమ) :టెన్త్ సిబిఎస్ఈ ఫలితాల్లో నైనా, ఇంటర్ ఫలితాల్లో నైనా, సైన్స్ బలంపియాడ్ ఫలితాల్లో నైనా, ఎఎంటిఐ ఫలితాల్లో నైనా, జె ఎస్ ఓ ఫలితాల్లో నైనా, గణిత వాణి ఫలితాల్లో నైనా మరీ ఏ ఫలితాల్లో నైనా రాజు విద్యా సంస్థల విద్యార్థులకు ఎవ్వరు సరిరారు. అందుకు నిదర్శనం నిన్న విడుదల అయిన ఇంటర్ ఫలితాలే. రాజు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. అంతే కాకుండా టెన్త్ సిబిఎస్ఈ ఫలితాల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనపరచి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. ఇంటర్ ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను రాజు విద్యా సంస్థల చైర్మన్ చమర్తి జగన్మోహన్ రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి చమర్తి లోకేష్ రాజులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ ఉపాధ్యాయల అంకిత భావం, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు ఇష్టంతో కష్టపడి నప్పుడే అద్భుత విజయాలు సాధించవచ్చునని మా విద్యా సంస్థల విద్యార్థులు రుజువు చేశారని ఆయన పేర్కొన్నారు. నిన్న విడుదల అయిన ఇంటర్ ద్వితీయ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మా విద్యార్థినీలు లహరి, అయిషాలు 990 మార్కులు సాధించి అన్నమయ్య జిల్లాలో టాపర్ గా నిలిచార న్నారు. అదే విధంగా జనాని, లక్ష్మీ కీర్తన అనే విద్యార్థినీలు 989 మార్కులు సాధించి జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచార న్నారు. అంతే కాకుండా 26 మంది విద్యార్థులు 980 మార్కులు, 88 మంది విద్యార్థులు 940 మార్కులు సాధించారన్నారు. ఇక ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితా ల్లో నవ్యశ్రీ, మేఘన, ఈక్షిత, రిషిత, బృహద్ బాను అనే విద్యార్థులు 465 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. 136 మంది విద్యార్థులు 440 మార్కులు, 252 మంది విద్యార్థులు 400 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఇకపోతే టెన్త్ సిబిఎస్ఈ ఫలితాల్లో మా విద్యార్థి కార్తికేయ 469 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. శశిధర్ రెడ్డి 462 మార్కులు సాధించి రాయచోటి టౌన్ ఫస్ట్ గా నిలిచారన్నారు. అంతే కాకుండా రేవంత్ కుమార్ రెడ్డి 461 మార్కులు సాధించి రాయచోటి టౌన్ సెకండ్ స్థానంలో నిలిచారన్నారు. అంతే కాకుండా దాత్రిశ్రీ పనబాక 452 మార్కులు సాధించి రాయచోటి టౌన్ తృతీయ స్థానం లో నిలిచారన్నారు. ఈ అద్భుత విజయాలలో భాగస్వాములైన మా విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్కులు సాదించి ఉన్నతమైన లక్ష్యాలను సాదించి, మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అయన ఆకాక్షించారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులకు, తల్లిదండ్రులకు మిటాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

**విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయులు...**

రాజు విద్యా సంస్థల యాజ మాన్యం ఆదేశాల మేరకు ఇంటర్, టెన్త్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ఉపాధ్యాయలు సన్మానించారు. ప్రిన్సిపాల్ శంకర్ నారాయణ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 990 మార్కులు సాధించిన లహరి, అయిషాలను సన్మానించి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శంకర్ నారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల అంకిత భావం, విద్యార్థుల నిరంతర సాధన, తల్లిదండ్రుల సహకారం వల్లనే ఈ ఫలితాలు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ ఫలితాల సాధనలో నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న రాజు విద్యా సంస్థల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా టెన్త్ సిబిఎస్ఈ క్యాంపస్ లో హెడ్ మాస్టర్ రమణయ్య ఆధ్వర్యంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. టెన్త్ సిబిఎస్ఈ ఫలితాల్లో 469 మార్కులు సాధించిన కార్తికేయ అనే విద్యార్థిని, 462 మార్కులు సాధించిన శశిధర్ రెడ్డిని, 461 మార్కులు సాధించిన రేవంత్ కుమార్ రెడ్డిని, 452 మార్కులు సాధించిన దాత్రిశ్రీ పనబాకను ఘనంగా సన్మానించి స్వీట్స్ పంపిణీ చేశారు. అత్యుత్తమ ఫలితాల సాధనలో కృషి చేసిన అధ్యాపకులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు రాజు విద్యా సంస్థల చైర్మన్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తు లో ఉత్తమ ప్రతిభ కనపరచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాక్షించారు.

# రాజంపేటలో రేడియంట్ వరల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ఉచిత కంటి వైద్య శిబిరం









రాజంపేట (ప్రజా సీమ): కడప జిల్లా రాజంపేటలో రేడియంట్ వరల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని నవీన్ చంద్ర కళ్యాణ మండలంలో నిర్వహించారు. రాజంపేట టిడిపి నియోజక వర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ప్రారంభించినారు. వివిధ ప్రాంతాల నుంచి రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైద్య పరీక్షల అనంతరం కొందరికి ఉచిత మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. మరికొందరికి ఉచిత కంటి ఆపరేషన్లకు సిఫార్సు చేశారు. రాజంపేట టిడిపి నియోజక వర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుమాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ల స్ఫూర్తితో అందరికీ ఆరోగ్యంఅనే లక్ష్యంగా ప్రతినెల రాజంపేటపరిసరప్రాంత ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేయాల నిర్ణయం తీసుకున్నా మని, అందులో భాగంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.

# ట్రాక్టర్ బోల్తా బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్





రాజంపేట (ప్రజా సీమ): రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రాక్టర్ బోల్తా పడి చికిత్స పొందుతున్న ఉపాధి హామీ కూలీలను పరామర్శించిన రాష్ట్ర విప్ రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్. ఆయనతోపాటు పాల్గొన్న రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మీ జనసేన, టీడీపీ శ్రేణులు. ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందారని, మరికొందరు తిరుపతి, కడప ఆసుపత్రిలల్లో చికిత్స పొందుతున్నారన్నారు. వారికి ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు.

## పెనగలూరు మండలం వి.యం.పురం గ్రామం వద్ద ట్రాక్టర్ బోల్తా

### - ఒకరు మృతి - 30 మంది గాయ పడ్డారు





రాజంపేట (ప్రజా సీమ): పెనగలూరు మండలం వి.యం.పురం గ్రామం వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.వి.యం.పురం గ్రామం నుంచి ఉపాధి హామీ పథకం కూలీలను తరలిస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. రెండు ట్రాక్టర్ల లల్లో ఉపాధి హామీ పథకం కూలీలు పని ముగించుకొని స్వగ్రామానికి బయలుదేరారు. ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో, కోనేరు వెంకటయ్య(60) అనే ఒక్కరు మృతి చెందగా, 30 మందికి గాయాలయ్యాయి. కూలీలందరూ వెలగ చర్ల గ్రామం కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెనగలూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాయలసీమ ప్రాంతానికి మేలు చేసింది వైఎస్ఆర్, జగన్ మాత్రమే

### - వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి




కడప (ప్రజాసీమ) : రాయలసీమ ప్రాంతానికి మేలు చేసిన నాయకులు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ మరియు వైఎస్ జగన్ మాత్రమేనని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. కడప వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం లో మాజీ డిప్యూటీ సిఎం అంజాద్ బాష, వైఎస్ఆర్ సిపి కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాథ్ రెడ్డి,మాజీ మేయర్ పాకా సురేష్, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యా నంద రెడ్డి లతో కలసి శ్రీకాంత్ రెడ్డి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ రాజశేఖర రెడ్డి రాయలసీమ లో పలు సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా కరవు ప్రాంతమైన రాయచోటి ప్రాంతంలోనే వెలిగల్లు, శ్రీనివాసపురం, జరికోన వంటి ప్రాజెక్టులను తీసుకువచ్చారని చెప్పారు.అలాగే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.ఇక నారా చంద్రబాబు నాయుడు రాయలసీమకు వచ్చిన లా యూనివర్సిటీ, హైకోర్ట్ వంటి సంస్థలను తొలగించారన్నారు.

## నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేసిన లారీ సుబ్బరాయుడు




చిట్వేలి(ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన నారా లోకేష్ బాబు, నీ చిట్వేలి మండలానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల లారీ సుబ్బరాయుడు నాయుడు, నారా లోకేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్, నియమితులు కావడం తెలుగుదేశం పార్టీకి మరింత శక్తినిచ్చిందన్నారు. యువతకు స్ఫూర్తిగా నిలిచి తెలుగుదేశం పార్టీని మరింతగా బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్టీ రామారావు ఆశయాలను మరింత చాటి చెప్పేందుకు జాతీయస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని తండ్రికి తగ్గ తనయుడుగా ఆయన నాయకత్వం ఉండాలని ఆశిస్తున్నామన్నారు. చిట్వేలి మండల టిడిపి పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

## టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంటుగా మంత్రి నారా లోకేష్

### - శుభాకాంక్షలు తెలిపిన టీఎన్ఎస్ఎఫ్ నేత మార్పూరి రమేష్



మదనపల్లె (ప్రజా సీమ) : తిరుపతి,నెల్లూరు జిల్లాల పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని గురువారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా రమేష్ చౌదరిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కావడం టిడిపి కుటుంబం చేసుకున్న అదృష్టమన్నారు.తిరుపతి,నెల్లూరు జిల్లాల పర్యటనతో యువతలో ఉత్సాహం పెరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.పార్టీ అభివృద్ధి దిశగా ఈ నిర్ణయం కీలకంగా మారబోతోందన్నారు.ఇప్పటికే ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పార్టీ కార్యక్రమాలోనూ చురుగ్గా పాల్గొంటున్నారని కొనియాడారు.నారా లోకేష్ ఆరోగ్యంలో తెలుగుదేశం పార్టీ బలీయమైన జాతీయ పార్టీగా ఎదుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.యువతకు మంత్రి నారా లోకేష్ రోల్ మోడల్ అని,ఆయన సారధ్యంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు.

## బీసీ కులగణనకు సీఎం చంద్రబాబు పెద్దన్న పాత్ర పోషించాలి

### - చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### - ఈనెల 19న తిరుపతిలో జరగాల్సిన బీసీల ఆత్మీయ సదస్సు వాయిదా

### - బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగం






మదనపల్లె (ప్రజా సీమ) : ఈనెల 19న తిరుపతిలో నిర్వహించ తలపెట్టిన బీసీల ఆత్మీయ సదస్సును తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగం పేర్కొన్నారు.గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని ది మదనపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పి.షణ్ముగం మాట్లాడుతూ ఈనెల 16,17,18 తేదీలలో పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో,ఆ సమావేశాలకు బీసీ నేతలు తప్పక హాజరు కావలసిన తరుణంలో ఈ సదస్సును వాయిదా వేయడం జరిగిందని,త్వరలోనే సదస్సు నిర్వహించే తేదీని ప్రకటిస్తామన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి దేశ జనాభాలో 60 శాతంపైగా ఉన్న వెనుకబడిన వర్గాల జనాభా లెక్కల తీయకపోవడం శోచనీయమన్నారు.ఎన్నో పర్యాయలు ఢిల్లీలో నిరసనలు,సెమినార్లు నిర్వహించి ఎంతోమంది ప్రధాన మంత్రులకు విన్నవించినా ఫలితం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు.మే 1,2026 తేదీ నుండి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణలో బీసీల జనాభా లెక్కలు సేకరించాలని,అలాగే చట్టసభలలో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.మహిళా బిల్లులో బీసీ మహిళలకు 33.3 శాతం బీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలన్నారు.కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని,బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలన్నారు.బీసీల దీర్ఘకాలిక సమస్యలను కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దన్న పాత్ర పోషించి న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.అదేవిధంగా బీసీల బాంధవుడు మహాత్మ జ్యోతిబాపూలే ద్విశతజయంతి ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రధానమంత్రి పర్యవేక్షణలో నిర్వహించాలని నిర్ణయించడం పట్ల ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.మహాత్మ జ్యోతిబాపూలే ద్వి శతాబ్ది వేడుకల కమిటీలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యని సభ్యుడిగా నియమించడానికి స్వాగతిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ఎంపికైన చామంచుల మల్లిక,ఏపి రజక అభివృద్ధి సంఘం వర్కింగ్ చైర్మన్ నాగయ్య,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి వనజ,రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ వల్లి,అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జె.శంకర్,జిల్లా అధికార ప్రతినిధి కలిశం ప్రకాష్ నాయుడులకు నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.బీసీల అభ్యున్నతికి నూతన కమిటీ సభ్యులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పాత్రికేయుల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### - మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం

### - జిల్లా కేంద్రంలో పాత్రికేయుల ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం




మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా పరిధిలోని ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య శ్రేయస్సు దృష్ట్యా మదనపల్లె ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలోని డిఇఐసి భవనంలో గురువారం ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సహకారంతో వైద్య ఆరోగ్యశాఖ,సమాచార పౌర సంబంధాల శాఖల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని సాధారణ వైద్య పరీక్షలు,ల్యాబ్ టెస్టులు,అవసరమైన వైద్య సలహాలు అందించారు.ఈ కార్యక్రమానికి మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా శిబిరంలో ఏర్పాటు చేసిన పరీక్షలు,వైద్య సేవలు,ల్యాబ్ సౌకర్యాలు,వైద్యుల కేటాయింపు వివరాలను ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు.ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తోందన్నారు.నిత్యం ప్రజల కోసం కృషి చేసే పాత్రికేయులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఈ శిబిరం ద్వారా అందించే పరీక్షలు బయట చేయిస్తే రూ.4 వేల నుంచి రూ.5వేల వరకు ఖర్చవుతాయని,ప్రభుత్వమే ఉచితంగా అందించడం జర్నలిస్టుల సంక్షేమానికి నిదర్శనమన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో పరిశుభ్రమైన వాతావరణంలో వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఈ అవకాశాన్ని జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ భారతి,ఆర్ఎంఓ డాక్టర్ రాధిక,జిల్లా డిసిహెచ్ఎస్ లక్ష్మీ ప్రసాద్,వైద్య బృందం,నర్సులు,ల్యాబ్ టెక్నీషియన్లు,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సార్వత్రిక మానవ విలువల నోడల్ సెంటర్‌గా మిట్స్ యూనివర్శిటీ

### - ప్రకటించిన అఖిల భారత సాంకేతిక విద్యా మండలి



కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి) ఏఐసిటిఈ,న్యూఢిల్లీ వారు 2025-27 సంవత్సరానికి యూనివర్సల్ హ్యూమన్ వ్యాల్యూస్ (సార్వత్రిక మానవ విలువలు) కోసం నోడల్ సెంటర్‌గా గుర్తింపు లభించిందని గురువారం వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలియజేశారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధి,విలువల ఆధారిత విద్యా విధానం,సమాజ సేవా దృక్పథం పెంపొందించడం వంటి అంశాల్లో మిట్స్ చూపుతున్న నిరంతర కృషిని గుర్తించి గౌరవ గుర్తింపు ధ్రువపత్రాన్ని అందజేశారు.సార్వత్రిక మానవ విలువలను విద్యా వ్యవస్థలో సమన్వయం చేయడం,ఇతర విద్యాసంస్థలకు కూడా ఈ విలువలను విస్తరించడం,పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక బాధ్యతల పట్ల విద్యార్థులు,అధ్యాపకులను ప్రోత్సహించడం వంటి అంశాలు ఈ గుర్తింపుకు కారణమయ్యాయి. మిట్స్ యూనివర్సిటీ అందిస్తున్న విలువల ఆధారిత విద్య దేశ నిర్మాణానికి దోహదపడుతుందన్నారు.భవిష్యత్తులో కూడా మానవ విలువలను పెంపొందించే విద్యను మరింత బలోపేతం చేస్తామని,విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో మిట్స్ యూనివర్సిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటి వ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ళ యూ.హెచ్.వి సెల్ మెంబెర్స్ మరియు అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,యూనివర్సిటీ యూ.హెచ్.వి సెల్ కో- ఆర్డినేటర్ డాక్టర్ బి.జగదీశ్ బాబు మరియు కో-కోఆర్డినేటర్ డాక్టర్ కే.చంద్ర మోహనలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తాచాటిన శ్రీ సాయి చైతన్య విద్యార్థులు

**- 989 మార్కులతో ఎం.సంజనకి రాష్ట్రస్థాయి ర్యాంక్**

**- కళాశాల ఆవరణంలో విజయోత్సవ సంబరాలు**



మదనపల్లె (ప్రజా సీమ) : ఏపీ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ సాయిచైతన్య జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ నిర్మల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కళాశాలలో ప్రథమ,ద్వితీయ సంవత్సర ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులను,ఉత్తమ ఫలితాల సాధనకు దోహదపడిన కళాశాల అధ్యాపకులు,సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.కళాశాలలో విద్యార్థులు సాధించిన మార్కులు ఆధారంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎం.సంజన 1000 మార్కులగానుకు 989 సాధించి రాష్ట్రంలో నాలుగవ స్థానం అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలో రెండవ స్థానంలో నిలవడం మాకెంతో గర్వకారణమన్నారు.అదేవిధంగా ఏ.చైతన్య 951,వై.కార్తీక 950 మార్కులు కైవసం చేసుకున్నారని వెల్లడించారు.బైపీసీ విభాగంలో ఎస్.అయేషా 1000 మార్కులకు 973,ఎస్.మనోజ్ 947 మార్కులు,అదేక్రమంలో సీఈసీలో కె.మేఘన 1000 మార్కులకి 940 మార్కులు,టి.దీపిక 927 సాధించారు.1000కి 900 మార్కులుపైగా 35 మంది విద్యార్థులు సాధించి సత్తా చాటారన్నారు.అదేవిధంగా జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ నందు ఎన్.అశోక్ 470 మార్కులకుగాను 458,ఎస్.నదీనా భాను 455 ఎంబైపీసీలో కె.వేద ప్రవళ్ళిక 436081 మరియు బైపీసీలో ఎస్.జుబియా 455మార్కులకి 441 మార్కులు,ఎస్.హర్షిత 440,సీఈసీలో 500 మార్కులకు జి.సింధు 483,పి.శివ కుమార్ 478,కె.శశింద్ర రెడ్డి 477 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల సీఈవో రాజేశ్వర్ రెడ్డి విద్యార్థులకు మరియు అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఇదేస్ఫూర్తితో పనిచేసి భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు,కళాశాల ఏవో ఆనంద రెడ్డి,అధ్యాపకులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

# సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో విస్డం సీబీఎస్సీ విజయభేరి




రైల్వేకోడూరు (ప్రజా సీమ) : రైల్వేకోడూరు స్థానిక గాంధీనగర్ నందలి విస్డం సీబీఎస్ఈ స్కూల్ 2025-26 విద్యా సంవత్సరం సీబీఎస్సీ పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన డి.శ్యామ్ రాజ్ 487/500 మరియు 100% ఉత్తీర్ణత సాధించినట్లు విస్డం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టి.ప్రదీప్ తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు వి.దీక్షిత 474, ఎస్.సాయి వెంకట శివ 470, టి.హిమదేవ్ చౌదరి 465, ఎం.చార్విక 451 అత్యధిక మార్కులు సాధించారు ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు మరియు సహాయ సహకారాలు అందించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు మరియు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్డం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టి.ప్రదీప్ అడ్మిన్ డైరెక్టర్ టి. మదన్మోహన్ మరియు ప్రిన్సిపాల్ .ప్రియాంక పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు

# జిల్లా వాణిజ్య విభాగం సెక్రటరీగా ప్రొద్దటూరు ప్రసన్న



రాజంపేట,(ప్రజా సీమ) వైసీపీ జిల్లా వాణిజ్య విభాగం సెక్రటరీగా రాజంపేట కొలిమిదికి చెందిన ప్రొద్దుటూరు ప్రసన్న నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం నుండి నియామక ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా వాణిజ్య విభాగంలో కష్టపడి పని చేస్తూ రాబోయే ఎన్నికలలో పార్టీ గెలుపుకు కృషి చేస్తామని, అలాగే తమకు అందించిన విభాగంలో పార్టీని బలవపేతం చేయడంతో పాటు మరింతగా ప్రజలలో నమ్మకాన్ని తీసుకువచ్చి పార్టీకి తన వంతు సేవలందిస్తానని ఆయన తెలియజేశారు. ఈ నియామకానికి సహకరించిన ఎంపీ మిధున్ రెడ్డికి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి, ఇతర నాయకులకు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# మంచి చూపు కోసం "చమర్తి"కంటి వెలుగు

**-ఆరోగ్య రాజంపేటయే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన - మీ ఆరోగ్యం మా బాధ్యత - వేలాదిగా హాజరైన ప్రజలు - ప్రతి ఒక్కరికి ఉచిత రవాణా,వైద్యం, భోజనం ఏర్పాటు**







రాజంపేట(ప్రజా సీమ) ప్రజలకు మంచి చూపు కోసం రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు రేడియంట్ వరల్డ్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన చమర్తి కంటి వెలుగు కార్యక్రమం కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, యువనేత నారా లోకేష్ సూచనలతో ఆరోగ్య రాజంపేటయే ధ్యేయంగా చమర్తి జగన్మోహన్ రాజు ఉచిత నేత్ర వైద్య శిబిరం కు అటు టిడిపి నాయకులు కార్యకర్తలు వాలంటీర్లుగా కూడా పనిచేసే పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రతి ఇంటికి నేత్ర సమస్య లేకుండా చూసేందుకు చేసిన ప్రయత్నం సఫలీకృతం అయింది. ఆరోగ్య రాజంపేట లక్ష్యంగా ఒక్కో అవయవానికి సంబంధించి ఒక్కో నెలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని చమర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్ఫూర్తితో లోకేష్ బాబు గారి సూచనల మేరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందనీ, అతి త్వరలో సుండుపల్లె,వీరబల్లె,నందలూరు, ఒంటిమిట్ట,సిద్ధవటంప్రాంతాలలో కూడా వైద్య శిబిరాలు ప్రత్యేకంగా నిర్వహిస్తామని జగన్ మోహన్ రాజు తెలిపారు.అంతకుముందు రాజంపేట పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వందలాదిమంది ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారని తెలియజేశారు. అదేవిధంగా వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలతో పాటు,రవాణా మరియు భోజన వసతి కూడా కల్పించారు.

వైద్య శిబిరానికి దాదాపు 1700 మందికి పైగా వైద్య సేవలు ఉపయోగించుకోగా,కంటి ఆపరేషన్ నిమిత్తం మొదటి విడతలో 25 మందిని పంపించామని,విడతల వారీగా ఆపరేషన్లు అవసరమైన వారికీ ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తామన్నారు. వైద్య శిబిరంలో రేడియంట్ ఫౌండేషన్ టీమ్ సభ్యులను చమర్తి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నాయకులు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

**- కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి**

**- ఈడిగపల్లిలో అన్నదాతలతో మమేకమైన సీనియర్ నేత**



మదనపల్లె (ప్రజా సీమ) : రైతులు సాగుచేసిన పంటలను రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మదనపల్లి నియోజక వర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి పరిశీలించారు. గురువారం పుంగనూరు నియోజకవర్గం, ఈడిగపల్లిలో రైతులు సాగుచేసిన వ్యవసాయ పొలాలను స్థానికులతో కలిసి సింగం రామకృష్ణారెడ్డి పరిశీలించారు. టమోటా సాగుచేసిన రైతులకు కొంతసేపు ఆయన పొలం పనులు చేసి సాయం చేశారు.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎండలకు పంట సక్రమంగా దిగుబడి రాలేదని,దీనివల్ల తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని తెలియజేశారు.సాగైనా పంటలకు కూడా గిట్టుబాటు ధర లేదని వారు సింగం రామకృష్ణారెడ్డి ఎదుట వాపోయారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు.వారి పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం వ్యవసాయం చాలా భారం అవుతుందని,గిట్టుబాటు ధర లేకపోతే పెట్టుబడిన సైతం కోల్పోవాల్సి వస్తుందని తెలియజేశారు.ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలో టమోటాలు అధికంగా సాగు చేస్తారని,ఈ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి,ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీని చేయాలని విన్నవించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే రైతులు అంతా మేలు జరుగుతుందని తెలిపారు.పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలమ్మ సూచనలు మేరకు రైతులను పరామర్శించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# నా భర్త,తోబుట్టువుతో సర్వం కోల్పోయాను

**- తాను ఇంటిలో లేని సమయంలో నగదు,బంగారు నగలు ఎత్తుకెళ్లారు**


**- పోలీస్ అధికారులు న్యాయం చేయాలని పావని వినతి**





మదనపల్లె (ప్రజా సీమ) : కట్టుకున్న భర్త,తోబుట్టువుల తీరుతో సర్వం కోల్పోయానని మదనపల్లి మండలం,వలసపల్లి పంచాయతీ,నవోదయ కాలనీలో నివాసం ఉంటున్న పావని తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆమె పాత్రికేయులతో తన గోడును విన్నవించుకుంది.తన భర్త ధనుష్ తో వివాహ సమయంలో మా తల్లిదండ్రులు 15 తులాల బంగారం,5 లక్షల నగదు ఇచ్చారన్నారు.తన కుమార్తెకి ఆరోగ్యం సరిగా లేని కారణంగా చికిత్స కోసం వెళ్ళిన సమయంలో నా భర్త ధనుష్,తోబుట్టువులు కౌసల్య ఆమె భర్త కిషోర్,ప్రభాకర్ నీలవేణిలతో ఇంటిని ధ్వంసం చేసి వస్తువులను చల్లాచెదురుచేసి రూ.లక్ష నగదు,బంగారు గొలుసు తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు.తన పేరుతో ఉన్న ఇంటిని సైతం శ్రీనివాసులు అనే వ్యక్తికి విక్రయించారన్నారు.ప్రస్తుతం నా భర్త నాకు దూరంగా ఉంటున్నాడని,వారి నుండి నాకు ప్రాణహాని ఉందని కన్నీరుమున్నీరుగా వినిపించింది.దీనిపై గురువారం తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు.పొరుగుంటి మహిళ మాట్లాడుతూ పావని ఇంట్లో లేని సమయాన్ని చూసుకొని ఆమె భర్త,కొంతమంది మహిళలు ఇంట్లోకి చొరబడి వస్తువులను బయటపడేయడం జరిగిందన్నారు.కావున పోలీస్ అధికారులు చొరవ తీసుకోని పావని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి



పెనగలూరు ప్రజా సీమ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజవర్గం పెనగలూరు మండల పరిధిలోని ఎ. వీ పురం గ్రామం వద్ద ఉపాధి హామీ పథకం కూలీలు వెళ్తున్న ట్రాక్టర్ తీవ్ర ఘోర రోడ్డు ప్రమాదం పై పెనగలూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఈ ఘటన లో మరణించిన కోనేరు వెంకటయ్య కుటుంబానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ప్రమాద విషయం తెలిసిన వెంటనే రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకొని అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు బాధ్యతలకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అక్కడ ఉన్న వైద్యులను కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల రవికుమార్ నియోజకవర్గ కార్యనిర్వాహన కార్యదర్శి తాటిపోయిన ధన, కోలా మురళి మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# ఇంటర్లో ప్రతిభ చాటిన రైల్వే కోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు







రైల్వేకోడూరు(ప్రజా సీమ) : రైల్వేకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ప్రతభ చాటారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి గంగారపు యశోధర మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం వీజ లో ఓ. గణేష్ 470/423, ఎజుజ లో యం. లోహిత 500/356, ద్వితీయ సంవత్సరంలో దీఅ్రూషె లో జి. శశి 1000/860, వీజ లో ఇ. శ్రీను 1000/829, ఎజుజ లో టి. ప్రశాంతి 1000/774,యు. కృష్ణ వంశీ 1000/734,యు. కళ్యాణ్ కృష్ణ 1000/711 మార్కులు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యాపక బృందాన్ని అభినంధించారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విజయభేరి

## - అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు



మదనపల్లె (ప్రజా సీమ) : ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో మదనపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలు అన్ని సబ్జక్టుల్లో సత్తాచాటారు.ఎంపీసీ విభాగంలోఎస్.సమ్రీన్ 980 మార్కులు సాధించగా,బి.రోహిణి 976 మార్కులు సాధించింది.బైపీసీ విభాగంలో సోఫియా ఫిరదోస్ 962 మార్కులు సాధించగా,నిహారిక 941,సిఈసీ విభాగంలో రమాదేవి 896,శారదా 884,హెచ్ఈసి విభాగంలో నాగమణి 958,శృతిలయ 813 మార్కులు సాధించారు.ఎంపీసీ విభాగంలో 33 మంది పరీక్షలకు హాజరు కాగా 32 మంది ఉత్తీర్ణత సాధించారు.మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో మహిత 470 మార్కులకుగాను 458 మార్కులు సాధించగా,అర్షియా 455 మార్కులు,బైపిసి విభాగంలో అయేషా 455 మార్కులకుగాని 436 మార్కులు,అంజిలిక 429 మార్కులు సాధించారు.సిఈసి విభాగంలో అస్మియా 500ల మార్కులకుగాను 491 మార్కులు సాధించగా,సభ అంజుమ్ 589 మార్కులు,హెచ్ఈసీ విభాగము మోదిని క్షేత్ర 491 మార్కులు,సానియా 428 మార్కులు సాధించారు.ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ఒకేషనల్ కోర్సుల్లో కూడా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి అత్యుత్తమ ఫలితాలను సాధించారు.ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్,అధ్యాపకులు అభినందించారు.

# ఆసర్ల గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

## ప్రజల సుభిక్షం కోరిన నేతలు

గాలివీడు ఏప్రిల్ 16(ప్రజా సీమ): మండలంలోని గోరాన్ చెరువు గ్రామం నల్లగుట్టలోని వెలసిన శ్రీ శ్రీ శ్రీ ఆసర్ల గంగమ్మ తల్లికి గురువారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

పూజలకు విచ్చేసిన నేతలకు స్థానిక ప్రజలు, కార్యకర్తలు, నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం వారి చేత పూజాది కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, గత జగన్ ప్రభుత్వంలో సీజీఎఫ్ నిధుల ద్వారా గాలివీడు మండలంలోని పలు ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. గాలివీడులో రామాలయ రాజగోపురం, ప్రహరీ నిర్మాణానికి రూ.80 లక్షలు, పందికుంటలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.50 లక్షలు, గోరాన్ చెరువులో అసర్ల గంగమ్మ ఆలయ నిర్మాణానికి రూ.24 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. అలాగే టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మండలంలోని 12 ఆలయాలకు రూ.1.20 కోట్ల నిధులు మంజూరు చేయించామని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధితో ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం పెరిగిందని అన్నారు.రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలు నాగరికతకు ప్రతీకలని, జగన్ హయాంలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అసర్ల గంగమ్మ తల్లి ఆలయానికి నిధులు మంజూరు చేయడంలో శ్రీకాంత్ రెడ్డి కృషి అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డిలను దుస్సాలువలతోసత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మిట్స్ వర్సిటీ కి యూని వర్సల్ హ్యూమన్ వ్యాల్యూస్ నోడల్ సెంటర్గా గుర్తింపు

## - వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువ రాజ్ వెల్లడి

మదనపల్లె ఏప్రిల్ 16, (ప్రజా సీమ): మదనపల్లె సమీపం లో గల (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ కు (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి) ఏఐసిటిఈ, న్యూ ఢిల్లీ వారు (సార్వత్రిక మానవ విలువలు) కోసం నోడల్ సెంటర్గా గుర్తింపు లభించిందని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలియ జేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విలువల ఆధారిత విద్యా విధానం, సమాజ సేవా దృక్పథం పెంపొందించడం వంటి అంశాల్లో మిట్స్ చూపుతున్న నిరంతర కృషిని గుర్తించి గౌరవ గుర్తింపు ధ్రువ పత్రంను అంద జేశారు. సార్వత్రిక మానవ విలువలను విద్యా వ్యవస్థలో సమన్వయం చేయడం, ఇతర విద్యాసంస్థలకు కూడా ఈ విలువలను విస్తరించడం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతల పట్ల విద్యార్థులు, అధ్యాపకులను ప్రోత్సహించడం వంటి అంశాలు ఈ గుర్తింపు కు కారణ మయ్యాయి. మిట్స్ యూనివర్సిటీ అందిస్తున్న విలువల ఆధారిత విద్య దేశ నిర్మాణానికి దోహద పడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా మానవ విలువలను పెంపొందించే విద్యను మరింత బలోపేతం చేస్తామని, విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చి దిద్దడంలో మిట్స్ యూనివర్సిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్, ఛాన్సలర్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ప్రో ఛాన్సలర్ యెన్.ద్వార కానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ళ యూ.హెచ్.వి సెల్ మెంబెర్స్, అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి యువరాజ్,యూనివర్సిటీ యూ.హెచ్.వి సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి జగదీశ్ బాబు, కో కోఆర్డినేటర్ డాక్టర్ కే చంద్ర మోహన్ లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం



జమ్మలమడుగు ఏప్రిల్ 16 (ప్రజా సీమ):మీ విద్యార్థుల ను మా గూడెం చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో చేర్పించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని గూడెం చెరువు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు నర్సాజి కొట్టాల,పొన్నతోట, వేమగుంట పల్లె,బొమ్మేపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ పాఠశాలను సందర్శించి అక్కడి తల్లిదండ్రులను ఉద్దేశించి 10వ తరగతి వరకు అప్ గ్రేడ్ అయినటువంటి గూడెం చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల్లో చేర్పించవలసిందిగా కోరారు.ప్రభుత్వం నుండి వచ్చే అనేక సంక్షేమ కార్యక్రమాలు పొంది వారి విద్యాభివృద్ధికి తోడ్పడవలసిందిగా తెలియజేశారు.విద్యార్థులకు పాఠశాలలో ప్రతి సబ్జెక్టుకు టీచర్ ఉన్నారని,కచ్చితంగా మీ విద్యార్థులకు నాణ్యమైన విద్య వచ్చేలా కృషి చేస్తామని,కేవలం చదువే కాకుండా విద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖనము,వక్తృత్వం వంటి అంశాల యందు కూడా శిక్షను ఇస్తామని తెలిపారు.అలాగే పాఠశాలలో కరాటే తరగతులు కూడా నిర్వహిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గురుకుమార్,హనుమాన్, విద్యాసాగర్,పిఎస్ హెచ్ఎం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం

## - మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష - మదనపల్లె జిల్లా కేంద్రంలో పాత్రి కేయుల ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం






మదనపల్లె ఏప్రిల్ 16, (ప్రజా సీమ): అన్నమయ్య జిల్లా పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య శ్రేయస్సు దృష్ట్యా మదనపల్లె ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలోని డిఇఐసి భవనంలో గురువారం ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వ హించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సహకారంతో వైద్య ఆరోగ్యశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని సాధారణ వైద్య పరీక్షలు, ల్యాబ్ టెస్టులు, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో ఏర్పాటు చేసిన పరీక్షలు, వైద్య సేవలు, ల్యాబ్ సౌకర్యాలు, వైద్యుల కేటాయింపు వివరాలను ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ ను అడిగి తెలుసు కున్నారు. ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయ కత్వం లో రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నిత్యం ప్రజల కోసం కృషి చేసే పాత్రి కేయులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా అందించే పరీక్షలు బయట చేయిస్తే రూ.4 వేల నుంచి రూ.5వేల వరకు ఖర్చవుతాయని, ప్రభుత్వమే ఉచితంగా అందించడం జర్నలిస్టుల సంక్షేమానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో పరిశుభ్రమైన వాతావరణంలో వైద్య సేవలు అందిస్తున్నా రని తెలిపారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జనరల్ ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ భారతి, ఆర్ఎంఓ డాక్టర్ రాధిక, జిల్లా డిసిహెచ్ఎస్ లక్ష్మీ ప్రసాద్, వైద్య బృందం, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 920 మార్కులతో ప్రతిభ చాటిన మొహసినాబాను



రాజంపేట/నందలూరు.ఏప్రిల్. 16(ప్రజా సీమ): నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి బాలికల జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో మొహసినాబాను ప్రతిభ చాటారు. బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 920 మార్కులతో మొహసినాబాను కళాశాలలో ప్రథమ స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, లెక్చరర్లు విజయ కుమారి, మస్తాన్, సంపత్ పవన్ కుమార్ తదితరులు మొహసినాబానుకు మిఠాయిలు తినిపించి పట్టు శాలువా, జ్ఞాపిక, పేనాలతో ఘనంగా సత్కరించారు. నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బాలికల జూనియర్ కళాశాలలో చదివి మంచి మార్కులతో ప్రతిభ చూపిన మొహసినాబాను మరింతగా పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు కోరారు.

# ఆరోగ్యం

## షాపులో కొన్న నెయ్యి ఒరిజనలా లేదా కల్తీదా? ఇలా చేస్తే ఈజీగా తెలిసిపోతుంది



మన భారతీయుల వంటగదుల్లో ఉండే అతిముఖ్యమైన పదార్థాలలో నెయ్యి ఒకటి. స్వచ్ఛత, సాంప్రదాయినికి చిహ్నంగా నెయ్యిని భావిస్తుంటారు. వంటల్లో మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక సంప్రదాయాలలో,పూజలు వంటి వాటికి నెయ్యిని వాడుతుంటారు. నెయ్యి చర్మ సౌందర్యానికి కూడా ఉపయోగించబడుతుంది. ఇక నెయ్యిని ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక రకాలుగా మేలు జరుగుతుంది. అనేక ప్రమాదకరమైన వ్యాధుల నుంచి కూడా నెయ్యి మనల్ని కాపాడుతుంది. ఆయుర్వేదంలో కూడా నెయ్యికి ఓ ప్రత్యేక స్థానం ఉంటది. నీటితో కలపండి మీరు కొన్న నెయ్యి నిజంగా స్వచ్ఛమైనదేనా అని అనుమానంగా ఉంటే.. చిన్న గిన్నెలో కొద్దిగా షాపు నుంచి కొన్న నెయ్యి వేయండి. అందులోనే రెండు మూడు చుక్కల నీళ్లు వేయండి. కాసేపు తర్వాత ఆ నెయ్యి నీటిలో వెంటనే కలిసిపోకుండా విడిపోయినట్లుగా అనిపించినా లేదా నీటి చుక్కలు నెయ్యి పైన తేలుతూ ఉన్నట్లు కనిపించినా అది కల్తీ నెయ్యి అని అర్థం చేసుకోవచ్చు. ఇలా జరిగిందంటే ఆ నెయ్యిలో ఖచ్చితంగా ఇతర పదార్థాలు అంటే ఆయిల్ లేదా జంతువుల కొవ్వులు కలిపి ఉండవచ్చు. అదే స్వచ్ఛమైన నెయ్యి అయి ఉంటే అందులో నీరు కలిపినప్పుడు అది వేరుగా కాకుండా,నీటితో కలిసి ఒక మృదువైన మిశ్రమంగా తయారవుతుంది. అది నీటిలో కలిసినా కూడా తన సహజమైన రూపాన్ని నిలుపుకుంటుంది. ఈ చిన్న పరీక్షతో నెయ్యి నాణ్యతను నిర్ధారించుకోవచ్చు.

రంగు మంచి స్వచ్ఛమైన నెయ్యి ఎప్పుడూ లేత బంగారు పసుపు రంగులో ఉంటుంది. ఈ రంగు చూడటానికి చాలా ఆకర్షణీయంగా,ఫ్రెష్ గా అనిపిస్తుంది. ఒకవేళ మీరు కొన్న నెయ్యి సాధారణం కంటే ఎక్కువగా తెల్లగా ఉంటే అది స్వచ్ఛమైనది కాకపోవచ్చు. అలా ఉంటే అందులో పిండి పదార్థాలు,హానికరమైన రసాయనాలు లేదా జంతువుల కొవ్వులు కలిపి ఉండవచ్చు. నకిలీ నెయ్యికి.. అసలైన,మంచి నెయ్యికి ఉండే సహజమైన బంగారు రంగు ఉండదు. కాబట్టి నెయ్యి కొనేటప్పుడు దాని రంగును జాగ్రత్తగా పరిశీలించడం చాలా చాలా ముఖ్యం. రంగును బట్టి అది స్వచ్ఛమైనదా కాదా అని కొంతవరకు గుర్తించవచ్చు.

ఫ్రిడ్జ్ లో పెట్టండి మీరు కొన్న నెయ్యి స్వచ్ఛమైనదా కాదా అని మరొక టెస్ట్ ద్వారా కూడా తెలుసుకోవచ్చు. ఒక చిన్న గిన్నెలో కొద్దిగా నెయ్యి తీసుకొని దానిని కొన్ని గంటలపాటు మీ ఫ్రిజ్‌లో పెట్టేయండి. కాసేపయ్యాక చూడండి. స్వచ్ఛమైన నెయ్యి అయితే అది గట్టిగా మారిపోతుంది. అంతేకాదు మీరు దానిని తాకితే జిడ్డుగా అనిపించకుండా ఒక గట్టి వెన్నలా ఉంటుంది. ఎలాంటి జిడ్డు మరకలు కూడా ఉండవు. స్వచ్ఛమైన నెయ్యి తన సహజమైన రూపాన్ని నిలుపుకుంటుంది. ఒకవేళ ఆ నెయ్యి ఫ్రిజ్‌లో పెట్టిన తర్వాత కూడా పూర్తిగా గట్టిపడకుండా ద్రవంగానే ఉండినా, లేదా దాని చుట్టూ జిడ్డు జిడ్డుగా అనిపించినా అది కల్తీ నెయ్యి అయ్యే అవకాశం ఉంది. అలా ఉంటే, అందులో జంతువుల కొవ్వులు లేదా తక్కువ నాణ్యత కలిగిన చౌకైన ఆయిల్స్ వంటివి కలిపి ఉండవచ్చు. ఇటువంటి పదార్థాలు నెయ్యి సహజమైన గట్టిపడే స్వభావాన్ని మార్చేస్తాయి. కాబట్టి ఇకపై మీరు నెయ్యి కొన్నప్పుడు దాని స్వచ్ఛతను పరీక్షించడానికి ఈ ఫ్రిజ్ ట్రిక్‌ను తప్పకుండా ప్రయత్నించండి.

వాసన స్వచ్ఛమైన నెయ్యిని ప్యాకెట్ ఓపెన్ లేదా బాక్స్ మూత తీసినా మీ ముక్కుపుటాలను తాకే ఆ సువాసన అద్భుతంగా ఉంటుంది. అది పాల నుండి వచ్చిన సహజమైన కొవ్వుల ప్రత్యేకమైన వాసన. ఆ సువాసనలోనే నెయ్యి స్వచ్ఛత దాగి ఉంటుంది. ఒకవేళ మీరు కొన్న నెయ్యికి ఆ మధురమైన వాసన లేకపోతే లేదా అది పుల్లగా అనిపించినా లేదా మీకు ఏదో అసహ్యకరమైన వాసన వస్తున్నట్లు అనిపించినా జాగ్రత్త వహించండి. అలా ఉంటే ఆ నెయ్యిలో వేరే నూనెలు, హానికరమైన రసాయనాలులేదా దానిని ఎక్కువ కాలం నిల్వ ఉంచడానికి వాడే ప్రిజర్వేటివ్స్ కలిపి ఉండవచ్చు. ఇటువంటి కల్తీలు నెయ్యి సహజమైన సువాసనను పూర్తిగా మార్చివేస్తాయి. కాబట్టి నెయ్యి కొనేటప్పుడు దాని సువాసనను తప్పకుండా పరిశీలించండి.

## కోటీశ్వరులు కూడా కక్కుర్తి పడి తినే రెసిపి ఇదే..ఎలా చేయాలంటే

తెలుగు వంటలు



సీ ఫుడ్ ని ఇష్టపడేవాళ్లలో చాలామంది ఇష్టపడే వంటకం పీతల ఇగురు. దీని రుచి అమోఘం,అద్భుతం. మాటల్లో వర్ణించలేని టేస్ట్ దీనిది. పీత మాంసం తియ్యని రుచి, సుగంధ ద్రవ్యాల ఘాటు, చిక్కటి గ్రేవీ ఈ వంటకాన్ని ప్రత్యేకంగా నిలబెడతాయి. అన్నం, చపాతీతో ఇది తింటే చాలా బాగుంటుంది. కోటీశ్వరులు కూడా కక్కుర్తిపడి మరీ తినే పీతల ఇగురు ఇంట్లోనే ఎలా తయారుచేసుకోవాలి, దీని తయారీకి కావలసిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి.

పీతల ఇగురు తయారీకి కావలసిన పదార్థాలు పీతలు – 1 కేజీ చింతపండు రసం – 1/2 కప్పు నూనె – 4–5 టేబుల్ స్పూన్లు ఉప్పు – రుచికి తగినంత పసుపు – 1/2 టీ స్పూన్ కారం – 2–3 టీ స్పూన్లు ఉల్లిపాయలు – 2 పెద్దవి పచ్చిమిర్చి – 3–4 కొత్తిమీర – కొద్దిగా కరివేపాకు – కొద్దిగా అల్లం వెల్లుల్లి పేస్ట్ – 2 టేబుల్ స్పూన్లు గరం మసాలా – 1 టీ స్పూన్ టమోటాలు – 2 మీడియం సైజు ధనియాల పొడి – 2 టీ స్పూన్లు జీలకర్ర పొడి – 1 టీ స్పూన్

పీతల ఇగురు తయారీ విధానం –ముందుగా ముందుగా పీతలను శుభ్రంగా కడిగి వాటి కాళ్లు, పెంకులను వేరు చేయండి. పెద్ద పీతలైతే వాటిని రెండు లేదా మూడు ముక్కలుగా కట్ చేసుకోండి.

–తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చెయ్యాలి. నూనె వేడెక్కిన తర్వాత కరివేపాకు, పచ్చిమిర్చి,తరగిన ఉల్లిపాయలు వేసి అవి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. –తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు ఒక నిమిషం పాటు వేయించాక తరిగిన టమోటాలు వేసి మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. –ఇప్పుడు పసుపు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి బాగా కలపండి. మసాలాలు నూనెలో కొద్దిసేపు వేగనివ్వండి. –ఇప్పుడు అందులో శుభ్రం చేసుకున్న పీతల ముక్కలు వేసి మసాలాలు బాగా పట్టేలా కలపాలి. –ఇందులో రుచికి తగినంత ఉప్పు వేసి ఒకసారి కలపండి.

–తర్వాత చింతపండు రసం పోసి బాగా కలిపి మూత పెట్టేయాలి. 10–15 నిమిషాలు లేదా పీతలు పూర్తిగా ఉడికే వరకు మీడియం మంటమీద ఉడికించాలి. మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి. అవసరమైతే కొద్దిగా నీరు చేర్చవచ్చు. –గ్రేవీ చిక్కబడిన తర్వాత గరం మసాలా, తరిగిన కొత్తిమీర వేసి కలిపి ఒక నిమిషం ఉంచి స్టవ్ ఆఫ్ చేయండి. అంతే పీతల ఇగురు రెడీ. –వేడి వేడి పీతల ఇగురు అన్నం, రొట్టె లేదా చపాతీతో వడ్డించండి.

ఆరోగ్య ప్రయోజనాలు పీతలు రుచికరమైనవే కాకుండా అనేక పోషక విలువలను కలిగి ఉంటాయి. పీతలు అధిక మొత్తంలో ప్రోటీన్‌ను కలిగి ఉంటాయి. ఇది కండరాల నిర్మాణం, మరమ్మత్తుకు చాలా అవసరం. ఒక కప్పు ఉడికించిన పీత మాంసంలో దాదాపు 24 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. పీతలలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సంతృప్త కొవ్వు తక్కువగా ఉండటం వల్ల ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. పీతలలో ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తపోటును తగ్గించడానికి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి.

## ఈ బోండా ముందు మైసూర్ బోండా ఏమాత్రం పని చేయదు..

### – నోట్లో వేస్తే బ్లాస్టే,ఎలా చేసుకోవాలో తెలుసా?



ఈ ఎండాకాలంలో పిల్లలకు స్కూల్స్ లేకపోవడం వలన వారు ఎప్పుడూ ఏదో ఒక స్నాక్ తినడానికి అడుగుతూనే ఉంటారు. లేకపోతే ఏదైనా చాకోలెట్, ఐస్ క్రీం వంటివి కోరుకుంటుంటారు. ఇవి ఆరోగ్యానికి హాని చేయడంతో పాటు ఎక్కువ డబ్బు కూడా ఖర్చు చేయిస్తాయి. అందుకే తల్లిదండ్రులు వారికి స్నాక్స్ చేసి ఇవ్వడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే ఇలాంటి సమయాల్లో రవ్వ బోండా ఒక అద్భుతమైన వంటకంగా చెప్పుకోవచ్చు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. టీ లేదా కాఫీతో కూడా ఈ బొండాను అద్దుకొని తినొచ్చు. ఈ బొండాను తయారు చేయడం కూడా చాలా సులభం. చిన్న చిన్న టిప్స్‌తో మరింత రుచికరంగా ఈ బొండాను మార్చుకోవచ్చు. ఈ స్టోరీలో ఈ రవ్వ బోండా ఎలా చేయాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది తెలుసుకుందాం రండి.

రవ్వ బొండా తయారీకి కావాల్సిన పదార్థాలు: ఉప్పు – రుచికి సరిపడా ఉప్మా రవ్వ – 2 కప్పులు మైదా –¼ కప్పు బేకింగ్ సోడా – ¼ టీస్పూన్ ఉల్లిపాయలు – 2 పచ్చిమిరపకాయలు – 3 అల్లం – 1 చిన్న ముక్క కరివేపాకు – కొద్దిగా కొత్తిమీర తరుగు – 2 టీస్పూన్లు నీరు – తగినంత నూనె – వేయించడానికి బియ్యంపిండి – 2 స్పూన్లు పెరుగు – 1 కప్పు.

రవ్వ బొండా తయారీ విధానం: ఒక గిన్నెలో 2 కప్పులు ఉప్మా రవ్వ, 2 స్పూన్లు బియ్యంపిండి,¼ కప్పు మైదా వేసి బాగా కలపండి. ఇందులో రుచికి సరిపడా ఉప్పు కూడా చేర్చండి. ఇప్పుడు ఆ పిండిని మొత్తాన్ని బాగా కలిపి పక్కన పెట్టుకోండి. ఇప్పుడు ఈ మిశ్రమంలో ఉల్లిపాయ తరుగు, పచ్చిమిరపకాయలు, అల్లం తరుగు, కరివేపాకు, కొత్తిమీర తరుగు జోడించండి. ఆ తరువాత వాటన్నిటినీ ఓసారి బాగా కలుపుకోండి. వీటిని వల్ల రవ్వ బొండా మరింత రుచికరంగా మారుతుంది.

ఇప్పుడు ఈ మిశ్రమంలో¼ టీస్పూన్ బేకింగ్ సోడా వేసి బాగా కలపండి. ఇది బొండా బాగా ఉబ్బడానికి, పొరలు పొరలుగా రావడానికి సహాయపడుతుంది. అనంతరం ఈ మిశ్రమంలో 1 కప్పు పెరుగు, తగినంత నీరు వేసి బాగా కలిపి ఒక పేస్టు తయారుచేయండి. నీరులా కారకుండా కొంచెం గట్టిగా ఉండే విధంగా ఉండాలి. ఇప్పుడు స్టవ్‌పై ఒక గిన్నె పెట్టి, బోండాలు వేయించడానికి తగినంత నూనె వేడి చేయండి. నూనె క్రమంగా వేడి అయ్యాక, రవ్వ మిశ్రమాన్ని చిన్న బోండాలుగా బాగా చేసి, వేడి నూనెలో వేయించండి. బొండాలు బంగారు రంగులోకి మారినపుడు, వాటిని తీసుకుని ఒక పట్టికపై లేదా పేపర్ టవల్‌పై ఉంచాలి.

## సమ్మర్‌లో ఈ అట్లే తినాలి



మజ్జిగ చుక్క అట్లు తయారీకి కావలసిన పదార్థాలు –బియ్యం పిండి – 1 కప్పు –పుల్లటి మజ్జిగ – 1 1/2 కప్పులు –ఉల్లిపాయ – 1 చిన్నది –పచ్చిమిర్చి – 2–3 –అల్లం – 1/2 అంగుళం ముక్క –కొత్తిమీర – 2 టేబుల్ స్పూన్లు –జీలకర్ర – 1/2 టీస్పూన్ –ఉప్పు – రుచికి సరిపడా –నూనె లేదా నెయ్యి – అట్లు వేయించడానికి తగినంత.

మజ్జిగ చుక్క అట్లు తయారీ విధానం –ఒక పెద్ద గిన్నెలో బియ్యం పిండి వేయాలి. అందులో పుల్లటి మజ్జిగను కొద్ది కొద్దిగా వేస్తూ ఉండలు లేకుండా బాగా కలపాలి. పిండి మజ్జిగలో పూర్తిగా కలిసిపోయి దోస పిండి కంటే కొంచెం పలుచగా ఉండేలా చూసుకోవాలి. –ఇప్పుడు సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, తురిమిన అల్లం, తరిగిన కొత్తిమీర, జీలకర్ర వేసి బాగా కలపాలి. –రుచికి సరిపడా ఉప్పు వేసి మరొకసారి బాగా కలపాలి. పిండిని కనీసం 15–20 నిమిషాల పాటు నాననివ్వాలి. ఇలా నానబెట్టడం వల్ల అట్లు మరింత మెత్తగా వస్తాయి. –స్టవ్ మీద ఒక నాన్–స్టిక్ పెనం లేదా సాధారణ పెనం ఉంచి వేడి చేయాలి. పెనం వేడెక్కిన తర్వాత కొద్దిగా నూనె లేదా నెయ్యి వేసి పెనం అంతా స్ప్రెడ్ చేయాలి. –ఒక గరిటెడు పిండిని తీసుకొని వేడెక్కిన పెనం మీద గుండ్రంగా పలుచగా పోయాలి. –అట్టు అంచులు కొంచెం ఎండినట్లుగా కనిపించినప్పుడు దానిపై కొద్దిగా నూనె లేదా నెయ్యి వేయాలి. –అట్టు ఒకవైపు బంగారు రంగులోకి వచ్చాక దానిని జాగ్రత్తగా తిప్పి రెండోవైపు కూడా కాల్చాలి. రెండు వైపులా బాగా కాలి బంగారు రంగులోకి వచ్చాక పెనం నుండి తీసి ప్లేట్‌లో పెట్టుకోవాలి. –ఇలాగే మిగిలిన పిండితో కూడా అట్లను వేసుకొని వేడి వేడిగా చట్నీ లేదా సాంబార్‌తో సర్వ్ చేయాలి. కొబ్బరి చట్నీ, టమాటో చట్నీ లేదా అల్లం చట్నీతో ఈ అట్లు చాలా రుచిగా ఉంటాయి.

# సినిమా న్యూస్



## వృషకర్మ రిలీజ్ డేట్.. నాగచైతన్య అప్డేట్!

అక్కినేని అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మిస్టికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చేసింది. 'విరూపాక్ష' డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వంలో చైతన్య చేస్తున్న ఈ సినిమా టీజర్‌తోనే అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ఎంతవరకు వచ్చింది? ఎప్పుడు విడుదల కాబోతోంది? అనే విషయాలపై చైతన్య స్వయంగా క్లారిటీ ఇచ్చారు. సినిమా బడ్జెట్ నుంచి విలన్ వరకు అన్నీ ఆసక్తికరంగా ఉన్న ఈ ప్రాజెక్ట్ గురించిన మరిన్ని విశేషాలు చూద్దాం.. నాగచైతన్య తన కెరీర్‌లో ముందెన్నడూ చేయని ఒక విభిన్నమైన రోల్‌లో ఈ సినిమాలో కనిపించబోతున్నారు. తాజాగా మీడియా ఇంటరాక్షన్‌లో చైతూ మాట్లాడుతూ, సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని వెల్లడించారు. ఇక ఇప్పటికే 85 శాతం చిత్రీకరణ పూర్తయిందని, కేవలం 15 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. మిగిలిన ఆ కొద్ది భాగాన్ని కూడా చకచకా పూర్తి చేసి, ఈ ఏడాది ద్వితీయార్థంలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. అవుట్‌పుట్ చూశాక చైతన్య ఎంతో కాన్ఫిడెంట్‌గా ఉండటం విశేషం. ఈ సినిమాను నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఏకంగా 120 కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. నాగచైతన్య మార్కెట్ దృష్ట్యా ఇది చాలా పెద్ద రిస్క్ అయినప్పటికీ, కథ మీద ఉన్న నమ్మకంతో మేకర్స్ ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఇక ఈ ప్యాన్-ఇండియా చిత్రానికి సుకుమార్ రైటింగ్స్ కూడా సహకారం అందిస్తుండటం సినిమాపై క్రేజ్‌ను డబుల్ చేసింది. 'వృషకర్మ'లో విజువల్స్ మరియు మిస్టరీ ఎలిమెంట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని ఇండస్ట్రీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి. సినిమాలో నాగచైతన్యకు జోడీగా టాలెంటెడ్ బ్యూటీ మీనాక్షి చౌదరి నటిస్తోంది. అయితే ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోతున్నది ఎవరంటే లాపతా లేడీస్ చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్పర్ష్ శ్రీవాస్తవ. ఈ సినిమాలో ఆయన విలన్ ఒక పవర్‌ఫుల్ రోల్‌లో మెరవబోతున్నారు. హీరో, విలన్ మధ్య జరిగే మైండ్ గేమ్స్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లు ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తాయని తెలుస్తోంది. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం ఈ మిస్టికల్ అడ్వెంచర్‌కు ప్రాణం పోయనుంది. చివరగా, 'వృషకర్మ' సినిమాతో నాగచైతన్య తన బాక్సాఫీస్ సత్తా చాటుతారని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. కార్తీక్ దండు 'విరూపాక్ష'తో ఎలాగైతే థ్రిల్ చేశారో, అంతకు మించి ఈ సినిమాలో మ్యాజిక్ ఉండబోతోందని సమాచారం. ఇక షూటింగ్ పూర్తయిన వెంటనే గ్రాండ్ లెవల్‌లో ప్రమోషన్స్ ప్రారంభించి, విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. 120 కోట్ల భారీ బడ్జెట్, మిస్టికల్ కథాంశం వెరసి ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద చైతన్యకు ఒక సాలిడ్ హిట్ దక్కుతుందని ఆశిద్దాం.



## ఆ హీరో కోసం సారా-ఖుషీ కపూర్ పోటాపోటీ!

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆయన కెరీర్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 56వ చిత్రం సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ సినిమాలో ధనుష్ సరసన నటించే కథానాయిక ఎంపిక విషయంలో చిత్ర బృందం కసరత్తులు మొదలు పెట్టింది. ధనుష్ సినిమాల్లో కథానాయిక పాత్రలకు మంచి ప్రాధాన్యత ఉంటుంది. నాలుగు పాటలకు..రొమాంటిక్ సన్నివేశాలకు నాయిక పరిమితం కాదు. హీరో రోల్ కు ధీటుగా నాయిక పాత్రను ధనుష్ కోరుకుంటాడు. ఈ నేపథ్యంలో నాయిక ఎంపిక విషయంలోనూ దర్శకులు అంతే జాగ్రత్తలు తీసుకుంటారు. ఈ ప్రాజెక్టు ప్రారంభంలో కన్నడ భామ రుక్మిణీ వసంత్‌ను కథానాయికగా ఎంపిక చేయాలని చిత్ర యూనిట్ భావించింది. దాదాపు అమె ఎంట్రీ కూడా ఖరారైంది. అయితే అమ్మడి బిజీ షెడ్యూల్ కారణంగా ప్రాజెక్ట్ వదులుకుంటుంది. ఎంత ప్రయత్నించినా డేట్స్ సర్దుబాటు చేయలేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టు నుండి తప్పుకుందని సమాచారం. రుక్మిణి తప్పుకోవడంతో ఇప్పుడు ఆ స్థానం కోసం బాలీవుడ్ బ్యూటీ సారా అలీ ఖాన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గతంలోనే దక్షిణాది సినిమాల్లో నటించాలని సారా తన మనసులోని మాటను బయటపెట్టింది. ధనుష్ వంటి జాతీయ అవార్డు గ్రహీత సరసన నటించడం తన కెరీర్‌కు ప్లస్ అవుతుందని ఆమె భావిస్తోంది. -ధురంధర్- సినిమాతో పాన్ ఇండియాలోనూ అమ్మడికి మంచి గుర్తింపు దక్కింది. తెలుగులో -యూఫోరియా- సినిమాతోనూ లాంచ్ అయింది. అయితే తమిళ్ లో మాత్రం ఇంకా లాంచ్ అవ్వలేదు. ఆ చాన్స్ ధనుష్ కల్పిస్తాడని అమ్మడు ఆశిస్తోంది. అయితే సారా అర్జున్ కు పోటీగా అతిలోక సుందరి శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ కూడా ఈ రేసులో వినిపిస్తోంది. -ది ఆర్చీస్- సినిమాతో వెండితెరకు పరిచయమైన ఖుషీ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు కోసం ప్రయత్నిస్తోంది. శ్రీదేవి వారసురాలిగా సౌత్ ఇండస్ట్రీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడానికి ధనుష్ సినిమా కంటే మెరుగైన ఆప్షన్ మరొకటి ఉండదని అమ్మడు భావిస్తోంది. దీంతో ఖుషీ కూడా ఈ పాత్రను దక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు కోలీవుడ్ మీడియా కథనాలు వెడెక్కిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హీరోయిన్ ఎంపిక మేకర్స్ కు సవాల్ గా మారే ఛాన్స్ ఉంది. సారా అలీ ఖాన్ కు ఉన్న అనుభవం, ఖుషీ కపూర్ కు ఉన్న ఫ్రెష్ లుక్ మధ్య చిత్ర యూనిట్ తర్జనభర్జన తప్పదు. ప్రస్తుతానికి ఇద్దరు నటీమణులతో ప్రాథమిక చర్చలు జరుగుతున్నాయని త్వరలోనే ఒకరిని ఖరారు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ధనుష్ మార్కెట్ క్రేజ్ దృష్ట్యా సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.




## బిగ్ బడ్జెట్ సినిమాలపై మృణాల్ క్లారిటీ!




గ్లామర్ కంటే పర్ఫార్మెన్స్‌కే నా ఓటు అంటున్న మృణాల్ ఠాకూర్, తాజాగా చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతున్నాయి. తన కెరీర్ గ్రాఫ్‌ను మార్చేసిన సీత, యష్ణ వంటి పాత్రల తర్వాత.. ఆ స్థాయి లేని సినిమాలకు గుడ్ బై చెబుతున్నానని ఆమె గట్టిగా చెప్పారు. తాజాగా 'డెకాయిట్' మూవీతో ఆమె ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె సెలెక్టివ్ జర్నీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు ఆ వివరాలు చూద్దాం.. మృణాల్ ఠాకూర్ తన కెరీర్‌లో 'సీతా మహాలక్ష్మి' (సీతారామం), 'యష్ణ' (హాయ్ నాన్న) వంటి పాత్రలను ఒక బెంచ్‌మార్క్‌గా భావిస్తున్నారు. ఆ స్థాయి నటనకు అవకాశం ఉన్న పాత్రలు దొరకడమే కష్టంగా మారిందని, అందుకే భారీ రెమ్యూనరేషన్ లేదా పెద్ద స్టార్స్ ఉన్నా సరే, తన పాత్రకు ప్రాధాన్యత లేకపోతే నిర్మొహమాటంగా 'నో' చెబుతున్నట్లు ఆమె వెల్లడించారు. కథలో లోతు లేని సాధారణ కమర్షియల్ రోల్స్ చేయడం కంటే, కాస్త ఆలస్యమైనా మంచి స్క్రిప్ట్ కోసమే ఎదురుచూస్తానని మృణాల్ స్పష్టం చేయడం విశేషం. విమర్శలు ఎలా ఉన్నా, తాజాగా విడుదలైన 'డెకాయిట్' మూవీతో మృణాల్ మళ్ళీ ఫామ్ లోకి వచ్చారు. ఏప్రిల్ 10, 2026న విడుదలైన ఈ యాక్షన్ డ్రామాలో అడివి శేష్‌తో కలిసి ఆమె పోటీపడి నటించారు. ఇక ముఖ్యంగా ఇంటర్వెల్ సీక్వెన్స్‌లో వచ్చే ట్విస్ట్ మరియు క్లైమాక్స్‌లో ఆమె పర్ఫార్మెన్స్ చూసి విమర్శకులు సైతం ఫిదా అయ్యారు. కొన్ని సీన్లలో అయితే హీరో శేష్‌ను కూడా మించిపోయేలా మృణాల్ తన నటనతో మాయ చేసిందని ఆడియన్స్ ప్రశంసిస్తున్నారు. సీతారామం, హాయ్ నాన్న వంటి క్లాసిక్ హిట్లలో మృణాల్ చేసిన పాత్రలు ప్రేక్షకులలో ఒక బలమైన ముద్ర వేశాయి. అందుకే ఇప్పుడు తన దగ్గరకు వచ్చే ప్రాజెక్టుల విషయంలో ఆమె చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. కేవలం భారీ బడ్జెట్ ఉంది కదా అనో, లేదా పెద్ద హీరో సినిమా అనో కళ్ళు మూసుకుని సంతకం చేయకుండా.. కథలో లోతు, తన పాత్రకు ఉన్న ప్రాధాన్యతను మాత్రమే చూస్తున్నానని ఆమె పేర్కొన్నారు. ఒక నటిగా తన స్థాయిని పెంచుకోవడమే కాకుండా, ప్రేక్షకులకు ఎప్పుడూ నాణ్యమైన కంటెంట్‌నే అందించాలనే ఉద్దేశంతోనే, ఎంత పెద్ద ప్యాకేజీ ఆఫర్ చేసినా పాత్రలో దమ్ము లేకపోతే నిర్మొహమాటంగా తిరస్కరిస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

## ప్లాస్టిక్ సర్జరీ- బొటాక్స్ పుకార్లపై స్పందించిన నటి



ప్రముఖ నటి అవ్ నీత్ కౌర్ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో తనపై వస్తున్న ప్లాస్టిక్ సర్జరీ - బొటాక్స్ పుకార్లపై ఎట్టకేలకు మౌనం వీడారు. తన ముఖ కవళికల్లో మార్పులు వచ్చాయంటూ నెటిజన్లు చేస్తున్న కామెంట్లను ఆమె తీవ్రంగా ఖండించారు. తన ముఖ సౌందర్యం , ఫీచర్స్ అన్నీ తన తల్లి నుండి వచ్చిన సహజమైన పోలికలని.. అనవసరమైన కాస్మెటిక్ చికిత్సల జోలికి వెళ్లలేదని స్పష్టం చేశారు. సెలబ్రిటీల బాహ్య రూపంపై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని ఈ సందర్భంగా అవ్‌నీత్ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుండే కెమెరా ముందు పెరుగుతున్న తనను చూస్తున్న ప్రేక్షకులకు.. వయసుతో పాటు వచ్చే సహజమైన మార్పుల గురించి అవగాహన ఉండాలని అవ్‌నీత్ పేర్కొన్నారు. కౌమార దశ నుండి యవ్వనం లోకి అడుగుపెట్టే క్రమంలో ముఖంలో వచ్చే మార్పులను సర్జరీగా పొరబడ టం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. దీనికి తోడు సరైన మేకప్ టెక్నిక్స్.. విభిన్నమైన కెమెరా యాంగిల్స్ .. లైటింగ్ వల్ల ముఖం కొన్నిసార్లు భిన్నంగా కనిపిస్తుందే తప్ప..అది ప్లాస్టిక్ సర్జరీ ఫలితం కాదని వివరణ ఇచ్చారు. సోషల్ మీడియాలో వచ్చే నెగెటివ్ కామెంట్స్.. బాడీ షేమింగ్ తన ఆత్మవిశ్వాసాన్ని ఏమాత్రం దెబ్బతీయలేవని అవ్‌నీత్ ధీమా వ్యక్తం చేశారు. ట్రోలర్స్ చేసే వ్యాఖ్యలను పట్టించుకోకుండా తన వృత్తిపరమైన బాధ్యతలపైనే దృష్టి సారిస్తానని తెలిపారు. చర్మ సౌందర్యం కోసం తాను ఎప్పుడూ సహజమైన పద్ధతులనే అనుసరిస్తానని.. ఆరోగ్యకరమైన జీవనశైలి .. ఫిట్‌నెస్ ద్వారానే తాను అందంగా కనిపిస్తున్నానని ఈ యువ నటి స్పష్టం చేశారు.

తన ముక్కు ముఖమార్పిడి చికిత్సలు చేయించుకోలేదని తెలిపారు. బాహ్య సౌందర్యం కంటే వ్యక్తిత్వం- ప్రతిభ ముఖ్యమని తన అభిమానులకు సందేశం ఇచ్చారు. అవ్‌నీత్ కౌర్ సినీ కెరీర్ విషయానికి వస్తే... ఒక డ్యాన్సర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించి అనతి కాలంలోనే టాప్ నటిగా ఎదిగారు. డాన్స్ ఇండియా డాన్స్ లిటిల్ మాస్టర్స్-ద్వారా గుర్తింపు పొందిన ఈ బ్యూటీ ఆ తర్వాత చంద్ర నందిని, అల్లాదీన్ నామ్ తో సునా హోగా వంటి సీరియల్స్ తో బుల్లితెర ప్రేక్షకులకు చేరువయ్యారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma